రష్యా జానపద గాథ:

బంగారు కాయ ఫలితం

ఒకానొకప్పుడు, మాస్కోవియన్ గ్రామంలో ఒక కమ్మరి నివసిస్తూండేవాడు. అతనూ,అతని భార్యా చక్కగా హాయిగా జీవిస్తూండేవారు కాని వారి కొక్కటే విచారం – అది పిల్లలు లేకపోవటం

ఆకురాలు కాలంలో, ఒకనాటి రాత్రి కమ్మరి భార్య కలగన్నది. కీకారణ్యంలో ఒక అక్రోటు చెట్టుకొమ్మ క్రింద కూలి వుండటం అతడ్ని చూసింది. ఈ చిత్రమైన కల వరుసగా మూడు రాత్రులు ఆవిడకు రావడంతో ఆమె భర్తను అడిగింది "అడవిలోంచి ఆ బంగారపు కాయను తెచ్చి పెట్టండి" నాకు అని.

కమ్మరి బయల్దేరాడు. అతడు తిరిగి తిరిగి ఆఖరికి ఒక దట్టమైన పొదలో అక్రోటు చెట్టుకొమ్మ కనుక్కున్నాడు. ఈ కొమ్మకు ఆ కాయ వున్నది. దాని పెంకు బంగారపుదే.

కమ్మరి యీ బంగారపు కాయను పగుల గొట్టగానే, అప్పుడా ద్రక్క చెట్టు మీదవున్న ఒక పుడతి కోసంగా అరిచింది. కమ్మరితో యిలా మాట్లాడింది:

'టాస్క్ – టాస్క్! అంటరాని నా కాయల్ని నువ్వెంత ధైర్యంగా పగలగొట్టావు!'

ఆ ఊడతేలు సామాన్యమైన ఊడత కాదు. దాని వంటిమీద పచ్చ వంటలా తెల్లగా వుంటుంది. దాని నెడ చుట్టూ బంగారపు కాయలతో చేసిన గొలుసు వున్నది.

'ఓ కనరాణీ! నా మీద కోపగించకు' అన్నాడు కమ్మరి నమ్రతతో. 'ఈ కాయలు ఇట్టుకోకూడదని నాకు తెలియదు. జబ్బుగావున్న నా భార్య అడిగిందికదా అని బహుమానంగా [illegible] ఇదిగో నీ కాయ, నువ్వే తీసుకో'

'నువ్వు నిజంచెప్పావు కనుక యిది గో యీ బంగారుకాయ నీకు బహుమానం' అంది తెల్ల ఊడత.

'లోపలి పప్పుతిని పెంకుల్ని దాచుకోమని నీ భార్యకుచెప్పు. నీకిద్దరుకొడుకులుపుడ్తారు. వాళ్లకి ఇరవైయేళ్ళొచ్చేసరికి చెరో కరికీ చెరో పెంకూ. ఈ అడవిలోకి వాళ్ళు తప్పకుండా రావాలి. పడ్రంగి పిట్ట పొడుచుకుతినే పప్పుడు కాగానే ఆ కాయ పెంకుల్ని నేలమీదకు జారవిడవమని చెప్పు, తిరువాత వారివారి కిన్నవి వారే యెంచుకుంటారు.

ఆ తెల్ల పుడత చెప్పినట్లుగా అంతా అల్లాగే జరిగింది: వసంతంలో కమ్మరి భార్య నిశ్శబ్దపడి కవలపిల్లల్ని కన్నది. ఇద్దరూ మగపిల్లలు. ఒకడికి నల్లటి మెరిసే కళ్ళు, రెండవవాడి కళ్లు మాత్రం నీలం.

అన్నదమ్ము లిద్దరూ పెరిగి పెద్దవాయారు. చక్కగా, బలంగా పుత్సాహవంతులై వున్నారు. నీలికళ్ళ అబ్బాయినే అంతా ప్రేమించేవారు. ఆ నల్లకళ్ళ అబ్బాయిని అంతా తప్పించేసుకునేవారు. ఎందుకనంటే అతనిలో దురాశ, గర్వమూ చాలా యెక్కువ.

ఈ కవలబిడ్డకి యిరవై యేళ్ళు వచ్చేసరికి వారిద్దరిని చెరో బంగారు డిప్పా లెండ్రి యిచ్చాడు. అది పుచ్చుకుని ఆ అన్నదమ్ము లిద్దరూ వారివారి అదృష్టాల్ని పరీక్షించుకుందుకు అడవిలోకి వెళ్ళారు.

పడ్రంగిపిట్ట పొడుచుకుతిన్న పప్పుడు కాగానే వారిద్దరూ ఆ బంగారు డిప్పలను క్రింద పారేశారు. పారేసి పారిపోయారు. వెనక్కి తిరిగి చూడకుండా ఇంటికి వెళ్ళిపోయారు.

ఎదురుగుండా చెట్టు కొమ్మమీద కూర్చునివున్న పుడతి వారు [illegible] ఆ క్రింద చెట్టు మొదట్లో రెండు కాయలు న్నాయి

'మీరు కావలసిన కాయను ఎందుకోండి' అంది తెల్ల పుడత. తొందరపడకండి. బాగా ఆలోచించి మరీ తీసుకోండి. మీ అదృష్టం అంతలో వుంది.'

ఆ అన్నదమ్ములిద్దరూ నల్లకళ్ళ అబ్బాయి మరింత ఆలోచించకుండా కాయ లేదు. పక్కన అంతలో [illegible] మెరుస్తున్న కాయను తీసేసుకున్నారు తీసుకుపోయారు తన నోట మధిలో [illegible] నాకుమీ-దీన్ని నిన్ను తీసుకో నిశ్చయం' అన్నట్లు [illegible] చూశాడు. [illegible] చేసేం

బాల నేరస్థులు-చికిత్స

చిరిగిపోయిన దుస్తులతో పీలగా అమాయకంగా ఉన్న ఒక పదేళ్ళ కుర్రవాణ్ణి వెంటబెట్టుకొని అతనితండ్రి ఒక రోజున శిశు మానసిక చికిత్సా కేంద్రానికి వచ్చాడు.

కుర్రవాడు చిచిండ్రీలాగా మురికైనవాడేనని, కాని చదువులో మాత్రం శ్రద్ధ లేదని తండ్రి చెప్పాడు. రోజూ బడినుంచి పారిపోయివచ్చి, వీధుల్లో ఆగమ్య గోచరంగా తిరుగుతూ ఉంటాడనీ, ఇతరుల ఇళ్ళలోకి జొరబడి, డబ్బు వస్తువులు దొంగిలిస్తూ ఉంటాడనీ, ఆ వస్తువులను ఆయిన కాడికి అమ్మేసి, నిజాయితీ, ఆటవస్తువులూ కొని వాటిని మామూలుగా తన స్నేహితులకు ఇచ్చేస్తూంటాడనీ, ఆయన చెప్పుకొచ్చాడు. ఒక్కొక్కప్పుడు ఆ కుర్రవాడు ఇంటినుంచి డబ్బు ఎత్తుకు పోతూంటాడట, గుంపుల్లో జేబు దొంగలు కొడుతూ వుంటాడట, ఇంట్లో అందర్నీ నానా హింసలుపెడుతూ, తిడుతూ ఎంతఅల్లరి చెయ్యాలో అంతా చేస్తాడట.

మూడేళ్ళనుంచి ఆ కుర్రవాడు ఈ అల్లరిపనులు సాగిస్తున్నాడు. ఎన్ని శిక్షలు వేసినా, చాపలిక కొట్టినా ప్రయోజనం లేకపోయింది. వాణ్ణి పోలీసులు రెండుసార్లు అరెస్టుజేసి, మందలించి వదిలిపెట్టారు.

బాల నేరస్థులకు ఈ కుర్రవాణ్ణి ఉదాహరణంగా పేర్కొనవచ్చును.

బాల నేరస్థులు

బాల నేరస్థుడంటే 18 ఏళ్ళలోపు వయస్సు గలిగి అనేక పర్యాయాలు నేరాలు చేసినవాడని నిర్వచించవచ్చును. ఆ నేరాలే గనుక వయోజనులుచేసి ఉండేట్లయితే, నేర విచారణ చేసి శిక్ష విధించడం జరుగుతుంది.

బాల నేరస్థులు సమాజం కట్టుబాట్లను నియమ నిబంధనలనూ ఉల్లంఘిస్తున్నారు.ఇది ఒకరకమైన మానసిక అస్వస్థత. మానసిక సంఘర్షణవల్ల బాలలు ఈ నేరాలు చేయడం జరుగుతుంది. ఒక సమస్యను దాటవేయడానికిగాని ఎదుర్కోడానికిగాని వారు అవలంబించే పద్ధతి అది. ఈ నేరాలకు ప్రేరణ మనస్సులోపలి పొరలలో ఎక్కడో నిగూఢంగా అణిగి ఉంటుందిగాని బైటికి కన్పించదు. బాల నేరస్థుడు సామాజిక వాతావరణంలో ఇమడలేని వ్యక్తి. అతడు ఇతరులకు చిక్కులు తెచ్చిపెట్టడమేకాక, తన అభివృద్ధికి తానే విరోధి అవుతాడు. అధికారాన్ని అంత్లలను ప్రతిఘటిస్తాడు. పరిసరాలను ఎలాగో అలా మార్పు చేయడానికి ప్రయత్నిస్తాడు. ఇతరులలో ఎంత మానవత్వం ఉంటుందో బాల నేరస్థులలోనూ అంతే మానవత్వం ఉంటుంది. మనసిచ్చి పుచ్చుకోడానికి మామూలు వ్యక్తులవలెనే అతను తహ తహలాడుతాడు కాని సాంఘిక వ్యతిరేక వైఖరి లేదాస్వభావం అనే బురఖాను అతడు తగిలించుకుంటాడు. సంఘం అతనిపట్ల ప్రవర్తించే ప్రవర్తనకు అతను చేసే ప్రతిక్రియ అది.

రెండు వర్గాలు

బాల నేరస్థులను రెండు తరగతులుగా విభజించవచ్చును. ఒక తరగతికి చెందిన బాల నేరస్థులు, ఎప్పుడూ ఉత్సాహంతో తొణికిసలాడుతూ, మానసికంగా ఎటువంటి కృంభిలాలు లేకుండా కార్యాతురులై ఉంటారు. వారిలో సాహసం మెండు. దేశటనం చేయడం, ఉత్సాహోద్రేకాలతో కూడిన పనులు చేయడం వారికి సరదా. ఎప్పుడూ వారి మనస్సులో ఏదో పురుగు తొలుస్తూనే ఉంటుంది. వారి ప్రవర్తన చాలా వినాశకరమైనది.

ఇక రెండో తరగతికి చెందిన బాల నేరస్థులు ఉన్నారంటే, వారికి సిగ్గు చిడియాలు ఎక్కువ. మెతకగా కన్పిస్తారు. కాని ప్రతీకారవాంఛ స్వార్థపరత్వం వారిలో గూడుకట్టుకొని ఉంటుంది. తప్పుచేసినప్పుడు తప్పు చేశామే అనేబాధ వారికి లేశమైనా ఉండదు. బాల నేరస్థులు పాశవిక ప్రేరణలవల్ల చోదితులై, ఆ తపనను ఎలాగో అలా తీర్చుకుంటారు. వారికి బాధ్యతలు, నిర్బంధాలూ, విధులూ పూచికపుల్లతో సమానం. వారికి జీవితంలో లక్ష్యం అంటూ ఉండదు. తాత్కాలికమైన వాంఛలతో కామనలతో వారిజీవితం చంచలమై స్థిరమైన కార్యశూరత్వానికి అవకాశంలేకుండా చేస్తుంది. ఇక బాల నేరస్థులుచేసే బడిఎగవేయడం, ఇంటి నుంచి పారిపోవడం, పోట్లాడడం, అబద్ధాలాడడం దగ్గర్నుంచి, దొంగతనం, గొమ్మా, హత్య, మానభంగం, గృహదహనం, తప్పతాగడంవంటి నేరాలవరకు ఎన్ని దుష్కృత్యాలైనా చేయవచ్చును.

బాలనేరస్థుల వయస్సు మామూలుగా 7, 18 ఏళ్ళమధ్య ఉంటుంది. వారిలో ఎక్కువమంది 14, 16 ఏళ్ల మధ్య వయస్సుగలవారే ఉంటారు. భారతదేశంలో జరిపిన అనేక పరిశీలనలవల్ల ఈ విషయం తెల్లమైంది. 10, 11 ఏళ్ళలోపు పిల్లలకు ఇల్లే ఆనందధామమని, కాని 14 లేక 15 ఏళ్ళ వయస్సులో యౌవనవశ అంకురించడంతో, వారికి నేస్థాన సంఖ్యలు పెరిగి, వ్యాపకాలు ఎక్కువౌతాయనీ' అందువల్ల వీరికి పైటి ప్రపంచమే స్వర్గధామమనీ, ప్రొఫెసరు ఉదయశంకర్ అభిప్రాయం పడుగున్నారు.

బాలనేరాలకు కారణాలు

బాల నేరస్థులకు పుట్టుకతోనే అటువంటి గుణాలు వస్తాయనీ, యిది ఒక విధమైన సంక్రమిత వ్యాధి అనీ, పూర్వం భావించేవారు. ఉదాహరణకు బాల నేరస్థులు సైలెంట్ జీన్లు అనేది లేకుండా పుడతారనీ, అందువల్లనే వారిని సంస్కరించడం అసాధ్యమనీ, అనుకొనేవారు. ఇది వంశపారంపర్యా సంక్రమంచే మానసిక వ్యాధి అవకాశానికి శాస్త్రీయమైన ఆధారమేమీ కన్పించదని, పాశ్చాత్యదేశాలలో జరిపిన పరిశోధనలవల్ల తేలింది.

పోలే, బాలనేరస్థులందరు మందబుద్ధులనే సిద్ధాంతాన్ని హీలీ, బర్ట్, బ్రోనర్, ప్రభృతులు పూర్వపక్షం చేశారు.

అనేక రకాల కారణాల సమష్టి ఫలితమే బాలనేరాలని ఇంగ్లండుకు సేకరించిన సాక్ష్యంవల్ల తేలింది. ఈ కారణాలు, శరీర, మానసిక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, వ్యక్తి సంబంధమైనవి.

శరీర సంబంధమైన కారణాలు

శరీర సంబంధమైన కారణాలు నేరస్థ ప్రవృత్తికి దారి తీయవచ్చును.

రచన:

డా॥ బి. డి. భాటియా

స్వతసిద్ధమైన మానసిక లోపాలు, ఎండాక్రిన్ గ్రంథులోపాలు, చెముడు, గుడ్డితనం, మేధసంబంధమైనవ్యాధులు మెదడుకు తగిలే దెబ్బలూ వీటి అన్నిటి వల్ల వ్యక్తి నిగ్రహం నశించి కట్టుతప్పి పోవచ్చును. ఉద్విగ్నత, అనారోగ్యం మరీ పొడుగుగానో లేదా పొట్టిగానో ఉండడం, శరీరంలో ఏదో లోపం ఉండడం, వీటి అన్నిటివల్ల బాలులకు రచ్చపై తమకు న్యూనభావం కలిగి వక్రమార్గాలలోకిదిగవచ్చును. ఇక వ్యక్తిగతమైన కారణాలు, ఇటువంటి వ్యక్తులు తమ లోపాలను కప్పిపుచ్చుకోవడం కోసం, దుందుడుకు తనానికి సంఘ వ్యతిరేక ప్రవర్తనకు దిగవచ్చును.

మానసిక కారణాలు

మానసికోద్వేగాలు, నిరాశలు, ఆకాంక్షలు. ఇవికూడా, నేరప్రవృత్తికి దోహదం చేస్తాయి. న్యూనభావం, అనురాగం తగినంత లభించకపోవడం, పెద్దల ఆజ్ఞలను ధిక్కరించడం లేదా పట్టలేనిగా అన్నిటికీ అణిగిపడి ఉండడం ఇవి అన్నీ బాలనేరస్థుల లక్షణాలు. ఉదాహరణకు ఒక వ్యక్తికి తగినంత రక్షణ ప్రేమ లభించకపోతే, మానభంగాలు, దొంగతనంవంటి నేరాలకు దిగుతాడు.

పరిసరాలు

ఇక బాల నేరాలకు పరిసరాలు కూడా కొంతవరకు కారణమే. దారిద్ర్యం, నిరుద్యోగం, కుటుంబంలో అన్యోన్య సంబంధాలు సరిగా లేకపోవడం మొదలైనవి ఈ తరగతిలోకి వస్తాయి. ఇరుగు పొరుగు సరిగా లేకపోవడం, నైతిక పతనానికి దారితీసే పరిస్థితులు, విశ్రాంతి సమయంలో ఆరోగ్యకరమైన వినోదం లేకపోవడం, పాఠశాలలో అనుకూలమైన పరిస్థితులు ఏర్పడకపోవడం, ఇవి అన్నీకూడా బాలనేరాలకు దారితీసే మరికొన్ని కారణాలు. కుటుంబం, మతం, సమాజం, ప్రభుత్వం ఇవి అన్నీ చేస్తేరకాల ప్రవర్తనలనవచ్చును. వీటిలో ఉన్న వ్యత్యాసం పిల్లలను కలవరపరిచి అస్థిమితి పరుస్తుంది. దానివల్ల పెద్దలన్నా, అధికారులన్నా, జుగుప్సకలుగుతుంది.

బాలనేరస్థులకు సహాయం

బాల నేరాలను తొలగించడానికి నివారణోపాయాలూ చికిత్సా ప్రక్రియలు కూడా అవలంబించవలసి ఉంటుంది బాల నేరాలను నివారించాలంటే, సాంఘిక సాంస్కృతిక పరిస్థితులను సమూలంగా మార్పుచేయవలసి ఉంటుంది. శిశు సంక్షేమానికి తోడ్పడే సాంఘిక సేవా సౌకర్యాలను బాగా అభివృద్ధి పరచవలసి ఉంటుంది.

బాల నేరాల నివారణకు తీసుకోదగు చర్యలలో కుటుంబ జీవితాన్ని బాగుపరచడం ఒకటి. గృహజీవితంలోనే పిల్లల వైఖరులను ప్రవర్తనను తీర్చిదిద్దడానికి వీలు అవుతుంది. శిశుపోషణ, శిశుసంరక్షణ ఎలా చేయాలో యువకులకు తైన తెలిపదండ్రులకు నేర్పవలసి ఉంటుంది. వివిధ వయస్సులకు చెందిన పిల్లలను ఎలా పెంచాలో వారి సమస్యలను ఎలా పరిష్కరించాలో తలిదండ్రులకు నేర్పవలసి ఉంటుంది. అనురాగాన్నీ ఆదరాన్నీ క్రమశిక్షణతో మేళవించినట్లయితే, పిల్లలు సంతోషంగా తయారు అవుతారు. పాఠశాలలు, మానసిక చికిత్సాకేంద్రాల ద్వారా [illegible] సంరక్షణ తరగతుల ద్వారా చాలా సత్ఫలితాలు సాధించవచ్చును. ఈ [illegible] అవసరం

బొంగురు గొంతుకు పదరింపు కుంటూ కూసింది కోడి.. వంతెయ కున్నాయ్ మరికొన్ని.... జతకలిసాయి పక్షులు సుప్రభాతానికి స్వాగతం చెప్పడానికన్నట్టు.

చీకటిని వెంటేసుకొచ్చిన రాత్రిని సాగనంపేందుకా అన్నట్టు వెల్తుర్ని వెంటేసుకుని పగలు వేగంగా వచ్చేస్తుంది.

వస్తున్న పగలునకు వెళ్తున్న రాత్రి స్వాగతం పలుతూంటో....లేక వెళ్తున్న రాత్రికి వస్తున్న పగలు వీడ్కోలు నిస్తుందో పూహించలేని స్థితిలో—

పాలేరు పిచ్చాయ్ పొలికట్టెతో పెరడు పూడ్వడం ప్రారంభించాడో లేదో "పిచ్చాయ్...." అంటూ ప్రశ్నించిన యజమానికంఠం వినిపించింది. చేతిలో పొలికట్టె జారిపోయింది...

మొదలయింది యజమానులు పని వాని కిడ్డుతగలడం. చేస్తూ చేస్తూ వున్న పనులు మానేసి పరుగులు తీయడం.

రుసరుసలాడ్తూ.. వరండాలో అటూ యిటూ పచారాలు చేస్తున్న యజమాని వస్తున్న పిచ్చాయిని చూసి "ఒరే పిచ్చాయ్.. ..... యీ ముండా కొడుకు ఇంకా చావలేదేమిరా. .... చికటితోనే చావమన్నాను..... అలసిపోతోంది. ..... స్టేషన్ కెళ్ళాలి, మంత్రిగారికి స్వాగతపు చేర్పాట్లు చేయించాలి."

"నేపోయి తొందరగా మంగల్ని పిలుచుకొస్తా బాబయ్యా" అని పిచ్చాయ్ అనడంతో గాని ఆగింపెగాడు సాంబయ్యగారి సంభాషణ.

పిచ్చాయ్ వెళ్ళాడు పిలుచుకొచ్చేందుకు.

"నీళ్ళు కాగాయనే" అని వేసిన సాంబయ్యగారికేకకు తృళ్లిపడి లేచింది కూతురు శాంత నిద్దుర మందంనుంచి

"పాడు గొడుగుడు, ఒకటే నసుగుడు" అంటూ సణుక్కుంటూ .... వెక్కళ్ళను గిచ్చుతున్న సూర్య కిరణాలనుంచి ముఖాన్ని తప్పించుకొని

పరిశుభ్రత

— మాదిని అప్పారావు

లకు ప్రాముఖ్యం ఇవ్వాలి.

సమాజంలో ఇల్లు తర్వాత పాఠశాలకు చాలా ప్రధాన స్థానం ఉంది. పాఠశాలలలో సానుభూతి, సహనం ఉన్న ఉపాధ్యాయులు ఉండాలి. పాఠ్యప్రణాళిక వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉండాలి. సహకారం, సంఘీభావం ప్రోత్సకంకావాలి. మంద బుద్ధులకు ప్రతిభావంతులకు చదువు నేర్పడానికి ప్రత్యేక సౌకర్యాలు ఉండాలి. శిశువుయొక్క వ్యక్తిత్వం పెంపొందడానికి అనువైన సామాన్య విశ్వాస వాతావరణం ఏర్పడాలి. శిశువుయొక్క ప్రేరణ వక్రమార్గాలు పట్టకుండా క్రీడలు, వ్యాయామంవంటి కార్యకలాపాలు ఏర్పాటు చేయాలి. బాల భవనాలు, యువజన క్లబ్బులు, వినోదకేంద్రాలు, మందలైనవి సెలక్టివ్గాలి. వినోద, సామాజిక ప్రయోజనాల నిమిత్తం, పాఠశాల భవనాలను ఆటస్థలాలనువిరివిగా ఉపయోగించాలి. బాల నేరాల నివారణకు అవలంబించదగు ప్రధానోపాయాలలో ఇది ఒకటి.

చికిత్సా సౌకర్యాలు

బాల నేరస్థులకు తోడ్పడే చికిత్సా సౌకర్యాలు రెండు తరహాలవి ఉన్నాయి. ఒకటి సంస్థ వేలుపల అనగా ఇంట్లోచేసే చికిత్స. రెండు సంస్థలోపలచేసే చికిత్స. మొదటితరగతి చికిత్సలో జరిమానాలు, జబ్బలు, ప్రొబేషను మొదలైనవి చేరుతాయి. వీటిలో దబ్బులు జరిమానాలు ప్రస్తుతం అవసరమైనవిగా పరిగణించబడుతున్నాయి.

ఇక రెండవ తరగతికి చెందిన చికిత్స చేసేటప్పుడు, బాలనేరస్థులను ప్రత్యేక పాఠశాలలలోనూ, పారిశ్రామిక పాఠశాలలలోను, రిమాండు గృహాలలోను, లేదా ప్రత్యేక సంరక్షణ గృహాలలోను ఉంచవలసి వస్తుంది. బాలనేరస్థులను కోర్టులకు అప్పగించడం, మానసిక చికిత్సా విధానాలను అవలంబించడం కూడా చేయవలసి వస్తుంది.

ఈ ప్రత్యేక పాఠశాలలలోను గృహాలలోను శిశువు యొక్క వ్యక్తిత్వాన్ని పెంపొందించాలి. నిర్భయత్వం ప్రేమ కల్పించాలి. శిశువులో ఆత్మవిశ్వాసాన్ని, ఆశను పెంపొందించి [illegible] సాధించాలి.

కథానిక:

'పరాధీన జీవులు'

— శ్రీ కె. దేవరాజు

"కిట్టకీ మాయింపనే శాంతా" అంటూ లేచేందుకు ప్రయత్నిస్తోంది సాంబయ్యగారి రెండవభార్య భవానమ్మ.

"వంటరునిషిరాలేదు బాబయ్యా" అని అంటున్న పనివనిషి "నీవేంజేస్తున్నావే వాడు రాకపోతే" అని అంటూ కసురుకున్నాడు గుడ్లురిమి పండ్లు కొరుకుతూ ..

"పాయి వెలిగిద్దామంటే తీసిన పేర్లు లేవు. నీళ్ళు తోడకుండానే పిచ్చాయ్ వెళ్ళాడాయెను. నన్నేంచేయమంటారు బాబుగారూ" అని అంటున్న సమయంలోనే-

"ఒసే పుల్లామా....కంట్లేకున్నా పొరలు కిష్కుకున్నాయా యేమే.. మీద విప్పుకు పాలు తాగేస్తున్నంగతి కానకుండా వున్నావ్" అంటూ దొచ్చింది శాంత.

పుల్లమ పరుగుతీసింది....మూడ మాంతిపై దెబ్బబడింది. గొంతుతడిసేందో కడుపునిండిందో గోమాతకు తెలుసు ఆ రహస్యం. బలవంతంగా లాక్కెళుతున్న దూడవేపు జాలిగా చూస్తుంది. తన ఆశక్తికి కుంగిపోతున్నట్లు.

"అమ్మాయి శాంతా! స్నానం చేస్తామంటే నీళ్ళులేవు. పనివాణ్ణి పిలవడానికని వెళ్ళిన పిచ్చాయి రాలేదు. ఇక నొక్కనిముషం ఆలస్యం చేసేందుకు వీలు లేదు. అద్దాల బీరువాలో వున్న నా ఖద్దరు బట్టలజతకు యిలా పట్టుకురా" అని సాంబయ్య అంటుంటే కూతురు చూపులు పక్కదోవలు తొక్కుతున్నాయి.

"నీకు కాదటే చెప్పేది....దిక్కులు చూస్తున్నావ్" అని అంటున్న తండ్రితో...."వద్దన్న కొద్దీ చాకలికి వేయిస్తిరి...బాగా గంజిపెట్టి గలగలలాడేలా యిస్తిరి పట్టించుకురమ్మని... ఒకటే ముసురాయె" అని-

అంటున్న కూతురు మాటలలో అరికాలిమంట నడినెత్తి కెక్కినట్టయి "చాల్లే ఆపు నీ సమర్థన" అని అంటూ వుండగా....

"కాఫీ కాలేదటమ్మా" అంటూ పైపూపులు చూసుకుంటూ వస్తున్న భవానమ్మకు పసారాలో మంచం తట్టుకుని బోర్లపడేంత పనయింది.... సాంబయ్యగారడ్డుకోక పోతే...

పడక పోయినా నడుం మాత్రం కలుక్కుమన్నట్టుంది. పైకి బాగా వినబడింది ఫళ్ళున శబ్దం.

కుర్చీలో చదువుకొబెట్టారు భార్యను సాంబయ్య. అంత బాధలో వుండికూడా... "పోలేరక్కడ సచ్చాడు" అని మరోవేపో అంటున్న ఆమె మాటలు వినినకర్ర పూపులతోసుకొచ్చిన గాలివేగాన కొట్టుకు పోయాయ్.

"నాన్నా యీవేళ....కేంద్ర ప్రభుత్వపు వ్యవసాయ పశుగణాభివృద్ధి సంక్షేమశాఖోద్యోగులు మన పశువుల దర్శించేందుకు వస్తున్నారు. బహుశా మన కోడెదూడను మెచ్చుకోవచ్చు" అని అంటూ కొడుకు శివరామయ్య గొడ్డుచావిడికేసి వస్తున్న పిచ్చాయి పైకి పుగ్రమూర్తిలా విజృంభించాడు.

"ఒరే పిచ్చాయ్ .... అలా ముఖం మూరెడుచేసుకు యేలాడేసుకొని యిప్పుడు చస్తున్నావా? నిన్ను నీ కేమని చెప్పానురా?" అంటూ గర్జిస్తుండగానే.

"బాబుగారూ మంగలి యీ వేళ పెద్దల కెట్టుకుంటున్నాడట.... రానని చెప్పాడు....

"దారిలో చాకలి పేరయ్య కనబడి బట్టలవలేదన్నాడు."

"మన పైపొలం కాలవకు కట్టేసి పేరయ్యగారు ఆయనపొలం తడుపుకుంటూంటే తగువాడి మరీ తీసిరావల్సి వొచ్చింది" అంటూ తను చేసివచ్చిన పనులు యేకరువు పెడ్తుండగానే....

సాంబయ్య కొడుకు పిచ్చాయ్ మెడమీద చెయ్యేసి నెట్టాడు చావిడికేసి....

ఆ తొందర్లో పాపం శివరామయ్య కాలు పుర్రుపేడలోపడి జర్రున జారింది. మోకాలు నేలను గుద్దుకొంది....సడుగుజారి పోయినంత పనయింది.

యజమాని కొడుకును వాటేసుకు లేపాడుభయపడ్తూ. పెద్దకులుస్తులనంటుకున్నానే అనుకుంటూ వొణికి పోతున్నాడు పిచ్చాయ్, ఎక్కడ వుకిమినా పిడుగుతనలాంటి వాళ్ళమీద నేపడ్తుంది గనుక....

కొడుకు సంరక్షణార్థమా అన్నట్టు అంగలు పంగలు వేసుకొస్తున్న సాంబయ్య పనిమీద మాట్లాడపోదామని వస్తున్న పొలం బాయింటుదాకు శివయ్య కాళ్ళల్లో పొలికట్టె అడ్డుపడి తూలుకుంటూ వచ్చి గుద్దుకున్నాడు సాంబయ్యగార్ని.

ఇద్దరూ కూలబడ్డారు "ఏంటింటి ఏమయిందేమయింది" అంటూ ఒక గొణ్ణెకరు వెగలనిమాటలతో ప్రశ్నించుకుంటూ.

పిచ్చాయ్ భుజంతోడుతో శివరామయ్యను వసారాలో కుర్చీలో కూర్చోబెట్టాడు. అప్పటివరకూ గాలి విసురుతున్న [illegible] పుల్లా [illegible] పంచిందీ యిద్దరకుకలిపి విసరమన్నట్టుగా.

"సుబ్బయ్య పొలంలో ఎరువు వల్లేసుకోవడం గూడా అయిపోయింది. మన పొలాలింకా కిలుపుతీయించేకాడే వున్నాయ్....పని వాళ్ళొచ్చి దొంగముండా కొడుకులయి పోతున్నారు" అంటూ చెప్పుకు పోతున్న శివయ్య మాటలు వింటూ వుండగా.... వస్తున్న వంటాడ్ని చూసి...

"ఏమిరా వీరాయ్ .. యిప్పటికి తీరుబడయిందర్రా....యింట్లో పనులు నీబాధపడుచేస్తాడనుకున్నావురా...." అంటూ గాండ్రుగాండ్రు మంటున్న చబ్బులిలాలేచాడు వీరాయ్ మీదికి....

ఇంటలో యెవరోవచ్చి "బాబుగారు మీ కొరకెవరో కార్లో వచ్చారు" అని చెప్పడంతో బ్రతికిపోయాడు వంటవాడు.

సాంబయ్య, శివయ్య లిద్దరు వీధిలోకెళ్లారు. కార్లోనున్నవారికి వంగి వంగి మరి దండాలెట్టారు స్వాగతం యిచేననట్టు....

పుష్టిగా దిగారు కార్లోనుంచి శాలువాలు-శిల్కు- పండలు గట్టుకుంటూ.

మొదటి రెండూ తిప్పటమనుగులూ తరువాత కొన్ని కుంచటం గెంటటంగా కనపడినా....నిలదొక్కుకు దబదబా నాలుగడుగులేసి మరి ఎదురుగావచ్చి నమస్కరిస్తూనిలబడ్డారుశివరామయ్య.

భవానమ్మను లోపలకు లాగేసి వీరాయ్, పిచ్చాయ్, పుల్లాయ్లు కుర్చీలు, బెంచీలు వరుసగా సర్దారు.

సాంబయ్య, శివయ్యలు తొక్కుతున్నారు. ఇంట్లో యింతవరకింకా పొయ్యి రాజలేదు. ఫలహారాలు, కాఫీ, అతిథిసత్కారం.

"ఏం శివయ్యా చూశావుగా ఇంట్లో పరిస్థితి. ఇకను ఎట్లాగిప్పుడు సచ్చేది." అని అంటున్న సాంబయ్యను ఓదార్చేందుకు వుపాయాన్వేషణలోమునిగిపోయిన శివయ్య.

"దొరికింది చక్కని వుపాయం."

"ఏంటది....ఎలా....?"

"పురుషోత్తంగారింటికి తీసుకెళ్ళమంటే మాయింటే మిషమీద సమస్య యిట్టే పరిష్కారమయిపోతుంది" అని అన్నారు.

పురుషోత్తంగారింట్లో ఆతిథ్యం, సత్కారం, జంటగా పెరుగుతుంట్రాయి.... ఊళ్లో యేదన్నా యిట్లాంటి వుపద్రవం వచ్చి పడ్డప్పుడు చల్లగా వారింటిపై నెట్టేయడం అలవాటు.

వారింటిల్లపాడ నన్నా అన్నా అష్ట కష్టాలూపడి పరువు [illegible] కార్యాన్ని గట్టెక్కిస్తే....అదంతా తమ మహిమే అన్నట్టు మురిసిపోతుంటారు గొప్పలు చెప్పుకుంటూ.

సాంబయ్య "ఆలశ్యం – అమృతం–విషం" అని అన్నారు గదూ పెద్దలు. పిచ్చాయని పిలిచి.... "పురుషోత్తంగారింటికి వెళ్లు"అని అంటుండగానే అప్పటికి వరకూ ప్రశాంతంగావున్న ఆకాశంలో మరో హడావుడి ప్రారంభమైనట్టు చప్పుడైతే పైకి తేరిపారచూసి....అల్లకల్లోలమైపోతున్న అదనులో "అతిథులొస్తున్నారు....అని....వె....ప్పూ..." అంటూ అన్నాడు అస్పష్టంగా.

పిచ్చాయ్ పరుగులో పోటీ పడ్డాయ్.... పురుషుల మెరుపుల.... వర్షపు చినుకులు, ..

"దగ్గర్లోనే పురుషోత్తంగారిని ఓ....చక్కని మిత్రులు .... మన హితులు.... వున్నారు.... వారింటికెళ్లి వస్తాం....యింతలో" అంటూవుండగా వొచ్చిన వారిలో ఒకాయన ..... "ఈవర్ణంలో ఎందుకులేండి....వీలంటే వచ్చిన పనయితే" అంటూలేచి గొడ్డు చావిడికేసి నడిచారు.

మిగిలినవారు కూడా వెంబడించారు.

అంయలో కొందరు లోపించిన అతిథ్యానికి బాధాతేళులు మొఖాన పులిమేసుకుంటున్నట్టు కనబడుతున్నారు గూడాను.

తేలకండ్లేసుకు చూస్తున్నాడు సాంబయ్య కాటిసీమలా వున్న గొడ్డు చావిడికేసి.....

విలేఖరులకు సూచనలు

విలేఖరులు, వార్తలు పంపేవారు ఈ క్రింది సూచనలను గమనించాలి.

1. కాగితానికి ఒకే వైపున సిరాతో విడివిడిగా తెలిసేటట్లు వ్రాయాలి. గోలుసు కట్టుతో వ్రాయరాదు. కనపడ – కనపడకుండా వుండే కార్బన్ కాపీలను పంపరాదు.

2. వార్తలు క్లుప్తంగా ఉండాలి. విషయం స్పష్టంగాను, సుబోధికంగానూ వుండేటట్టు వ్రాయాలి.

3. గ్రామాల నుండి వార్తలు పంపేవారు ఆయా తాలూకా, జిల్లాల పేర్లను కూడా ఉదహరించాలి. —సంపాదకులు.